ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

కల్వకుర్తి, ఫిబ్రవరి 15: గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ జయంతిని శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో బీఆర్ఎస్ ఎస్టీ సెల్ రాముునాయక్ నేతృత్వంలో సేవాలాల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ.. సేవాలాల్ అడుగుజాడల్లో నడుస్తూ సేవా తత్వాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాశ్‌రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలం, మాజీ వైస్ చైర్మన్ సాహెద్, పీఏసీసీఎస్ డైరెక్టర్ రాము, బీఆర్ఎస్ నాయకులు జంగయ్య, మనోహర్‌రెడ్డి, మధు, బోజిరెడ్డి, మాధవరెడ్డి, గోపాల్ నాయక్, గుండ్యా నాయక్, నిశాంత్, కుబ్యానాయక్, హన్మంత్‌నాయక్, రంజిత్ నాయక్, పాండు నాయక్, రాజేందర్‌నాయక్, వంశీ నాయక్, రాజు నాయక్, జితేందర్‌నాయక్, భాస్కర్‌నాయక్, యుగందర్‌నాయర్, తిరుపతినాయక్, జాంగీర్, సూరి, భీమయ్య పాల్గొన్నారు.

గిరిజన హక్కుల సంఘం ఆధ్వర్యంలో..

గిరిజన హక్కుల సంఘం, ఉద్యోగుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో కల్వకుర్తిలో సంత్‌సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు ర్యాలీ చేపట్టారు. పాలమూరు చౌరస్తాలో సేవాలాల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ శివరాం డాక్టర్ యశోధబాయి,మహిపాల్ నాయక్, జైపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ అడుగుజాడల్లో నడుద్దాం

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి15: గిరిజనులకు ఆరాధ్యుడు గిరిజనుల జాతి కోసం తన జీవితాన్ని అంకితం చేయడంతో పాటుగా వారిని చైతన్యవంతులుగా తీర్చేందుకు కృషి చేసిన సంత్‌సేవాలాల్ అడుగుజాడల్లో గిరిజనులు నడవాలని ప్రభుత్వ దవాఖాన సూపరిండెంట్ వైద్యులు శివరాం అన్నారు. పట్టణంలోని మహిత హాస్పిటల్‌లో సంత్‌సేవాలాల్ విగ్రహం వద్ద జయంతిని గిరిజనులతో కలిసి నిర్వహించారు. అనంతరం చిత్రపటానికి పూలమాలవేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో వైద్యురాలు యశోద, చంద్రుడు, మహిపాల్, శంకర్, లక్ష్మణ్, శ్రీను, రవి, రమేశ్‌పాల్గొన్నారు.

బిజినేపల్లి మండలంలో..

బిజినేపల్లి, ఫిబ్రవరి 15: మండలంలోని ఆయా గ్రామాల్లో జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ మార్కెట్ చైర్మన్ కుర్మయ్య, మంగి విజయ్, లక్ష్మి, గోపి, లింబ్యానాయక్, రాములునాయక్ తదితరులు ఉన్నారు.

అచ్చంపేట మండలంలో..

అచ్చంపేటటౌన్, ఫిబ్రవరి 15: హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సంత్ సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. బీఆర్ఎస్ నేతలు పాల్గొని మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సత్యవతి రాథోడ్ చేతుల మీదుగా సంత్ సేవాలాల్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పదర మాజీ జెడ్పీటీసీ ముడావత్ రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

తెలంగాణ భవన్‌లో ..

అచ్చంపేటరూరల్, ఫిబ్రవరి15: హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం జరిగిన సేవాలాల్ జయంతి వేడుకల్లో పదర మాజీ జెడ్పీటీసీ ముడావత్ రాంబాబు నాయక్, నియోజకవర్గ బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు కొర్ర వంశీనాయక్ పాల్గొన్నారు. అంతకుముందు మహా బోగ్ బండార్‌లో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో పత్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

లింగాల మండలంలో..

లింగాల, ఫిబ్రవరి 15: సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని ధారారంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బంజార నాయకులు శ్రీనివాస్‌రాథోడ్ మాట్లాడారు.. సేవలాల్ బంజార జాతికి చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా మండలంలోని సూరాపూర్‌లో మేరమా భవానికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ తనయుడు యశ్వంత్, గిరిజన నాయకులు బాలాజీ, రాజు, శంకర్‌రాథోడ్, దేవేందర్,శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

వెల్దండ మండలంలో..

వెల్దండ, ఫిబ్రవరి 15: మండలంలోని గిరిజన భవనంలో సంత్ సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీలు నాగులు నాయక్, మోతిలాల్, హన్మంతునాయక్, గణ్యానాయక్, హరికిషన్‌నాయక్, పంతునాయక్, తిర్పతినాయక్, లక్ష్మణ్ నాయక్, మహేశ్ తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిలో జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

అచ్చంపేటలో చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు

బిజినేపల్లి మండలం వసురాం తండాలో

వెల్దండ మండలంలో బోగ్ నిర్వహిస్తున్న గిరిజన నాయకులు

బైపాస్ బాధితులను ఆదుకోవాలి

దీక్షలో మాట్లాడుతున్న కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరశురాములు

- **కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరశురాములు**

చారకొండ, ఫిబ్రవరి 15: జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారి విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరశురాములు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బైపాస్ బాధితులు చేపట్టిన నిరహార దీక్షలు శనివారం ఐదోవ రోజుకు చేరాయి. దీక్షలకు సీపీఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యు లు ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిలక బాల్‌రెడ్డి, సీపీఐ జిల్లా నేతలు శ్రీనివాసులు, అధ్యయన వేదిక కన్వీనర్ అశోక్ గౌడ్, ధర్మ సమాజ్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్ సంఘీభావం తెలిపి మాట్లాడారు.. జాతీయ రహదారి విస్తరణలో 29 కుటుంబాలు ఇండ్లు కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉంటే అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. బాధితులకు పరిహారం పెంచి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు పక్షాన అఖిల పక్షం పార్టీలతో పాటు ప్రజాసంఘాలతో కలిసి న్యాయమైన హక్కుల సాధనకు పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు గోపాల్, అశోక్‌గౌడ్, మద్దినారాయణరెడ్డి, బాలయ్య, మాజీ సర్పంచ్ బుచ్చయ్య, డీఎస్పీ నాయకులు మల్లేశ్, కొండల్, బాధితులు కిరణ్, యాదమ్మ, చిట్టెమ్మ, వెంకటయ్య, లింగం, అంజయ్య పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనకు కృషి

శిబిరాన్ని సందర్శించిన తాసీల్దార్ సునిత

చారకొండ, ఫిబ్రవరి 15: క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తున్నట్లు మండల వైద్యాధికారి మంజుభార్గవి అన్నారు. శనివారం మండల కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులకు ఎక్స్‌రే, తెమడ పరీక్షలు చేసి ప్రథమ చికిత్సలు నిర్వహించినట్లు చెప్పారు. శిబిరంలో 170మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. శిబిరాన్ని తాసీల్దార్ సునిత సందర్శించారు. కార్యక్రమంలో వైద్యాధికారి జగన్‌లాల్, సీహెచ్‌వో శేఖర్‌రెడ్డి, హెచ్‌ఈవోలు మేషేక్, ఎన్టీవీ చారి, సిబ్బంది శరత్, అలివేలు, సరిత, లింగమయ్య, పద్మవాణి, విజయలక్ష్మి, చెన్నమ్మ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల జాబితా ఆవిష్కరణ

ఓటరు జాబితాను విడుదల చేస్తున్న ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్

చారకొండ, ఫిబ్రవరి 15: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఆరు ఎంపీటీసీ స్థానాలకు, జెడ్పీటీసీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల జాబితాను శనివారం ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 41పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో 500పైగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మండలంలో మొత్తం 21,151 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్, పంచాయతీ కార్యదర్శి గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై అక్రమకేసులు ఎత్తివేయాలి

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 15 : జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని శనివారం డీఎస్పీ బుర్రిశ్రీనివాస్‌కు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. ఈ నెల 12వ తేదీన అస్వస్థతకు గురైన తెలకపల్లిలోని దివ్యక్లినిక్ అనే ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న విద్యార్థుల వార్తను ప్రచురించారని ప్రిన్సిపాల్ ఆదానిరశ్మీ ఫిర్యాదు మేరకు పోలీసులు పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని కోరారు. ఆర్డీవో కార్యాలయం నుంచి జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలు ధరించి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీగా తరలివచ్చారు. కార్యక్రమంలో అబ్దుల్లాఖాన్, జెమిని సురేశ్, చంద్రశేఖర్‌రావు, రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చారిత్రక కట్టడాలు జిల్లాకు నిలుపుటద్దం

క్షేత్రపర్యటనలో డిగ్రీ విద్యార్థులు, అధ్యాపకులు

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 15 : బిజినేపల్లి మండలంలో చారిత్రక కట్టడాలు నిలుపుటద్ధంగా ఉన్నాయని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య అన్నా రు. శనివారం లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఒకరోజు చారిత్రాత్మక క్షేత్ర సందర్శనకు నందివడ్డెమాన్‌ను సందర్శించారన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులను మన ప్రాచీన చరిత్రకు సంబంధించిన సాంస్కృతిని సంప్రదాయాలను ఆధ్యాత్మికను తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ ధర్మ, కళాశాల అధ్యాపక బృందం సతీశ్, డాక్టర్ రవీందర్, డాక్టర్ చంద్రశేఖర్, సుధాకర్, నరేశ్, డాక్టర్ రాత్లావత్ కృష్ణ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ.. మహిళ మృతి

బిజినేపల్లి, ఫిబ్రవరి 15: చికిత్స పొందుతూ మహిళా మృతి చెందిన ఘటన మండలంలోని వెల్గొండలో శనివారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్గొండకు చెంది సౌదమ్మ (40) కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడేదని స్థానికులు తెలిపారు. ఈనెల 12న కడుపునొప్పి విపరీతంగా రావడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం జరిగిందన్నారు. గమనించిన చుట్టుపక్కల వారు జిల్లా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి భర్త చిన్నయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

★ మహబూబ్‌నగర్‌లో ప్రముఖ సోలార్ కంపెనీలో పనిచేయుటకు ITI ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ చేసిన వారు కావలెను. సం॥ప్రు॥ 8686166354, 7842520780.

NT-MBNR

CHANGE OF NAME

★ I, CHANDRAGIRI VENKATA LEELA, R/o. F.No. 404, Ishwarya Apts., NR-LIC Off, Palsabgutta, Mahabubnagar-509 001. Changed My Name as BACHU LEELA, W/o. Bachu Nagaraju.

NT-329801

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

అగ్ని ప్రమాదాలపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న అధికారులు

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 15 : మండలంలోని నార్లాపూర్ గ్రామ ఆలయంలో శివభక్తులకు, చుట్టుప్రక్కల నుంచి వచ్చిన ప్రజలకు అటవీ శాఖ అధికారులు అడవుల్లో జరిగే అగ్నిప్రమాదాలపై శనివారం అవగాహన కల్పించారు. రేంజ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు.. అడవులలో జరిగే అగ్ని ప్రమాదాల నివారణ చర్యలను ఆలయంలో ఉన్న శివస్వాములకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలకు అడవుల్లో అగ్నిప్రమాదాలను వివరించి సహకరించాలని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రేంజ్ అధికారులు ముజీబ్‌ఘోరి, నీలేశ్, జయరాజు, మల్లేశ్, శ్యామ్, లిఖిత తదితరులు పాల్గొన్నారు.

ధర్మ భిక్షం సేవలు మరవలేనివి

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

చారకొండ, ఫిబ్రవరి 15: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ ధర్మభిక్షం సేవలు మరవలేనివి అని సీపీఐ జిల్లా నేతలు శ్రీనివాసులు, పరశురాములు అన్నారు. శనివారం మండలంలో ధర్మభిక్షం జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల పక్షాన నిరంతరం పోరాటం చేశారని గుర్తు చేశారు. గీత కార్మికుల హక్కుల సాధనకు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆంజనేయులు, సీపీఐ నాయకులు గోపాల్, రాజు, వెంకటయ్య, రాజు, నవీన్, శేఖర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఫొటో, వీడియోగ్రాఫర్స్ నూతన కమిటీల ఎన్నిక

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 15 : జిల్లా కేంద్రంలో శనివారం ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీలను శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నేతాజీగౌడ్ మాట్లాడుతూ.. అచ్చంపేట, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి తాలూకా, ఆయా మండలాల్లో నూతన కమిటీలు వేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడిగా నేతాజీగౌడ్, జిల్లా సహాదారులుగా శ్రీను, అచ్చంపేట పట్టణ అధ్యక్షుడిగా గిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్‌లు పోటీలో పాల్గొంటారన్నారు.

ఆటోకార్మికులకు జీవనభృతి చెల్లించాలి

- **ప్రభుత్వ నిర్లక్ష్యంపై**

ఆటోకార్మికుల దిష్టిబొమ్మ దహనం

ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 15: ఫ్రీ బస్సు వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో రవాణా కార్మికులకు జీవన భృతి చెల్లించాలని ఆటో కార్మికులు నిరసన తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్, సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అంబేద్కర్ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబిమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి మాట్లాడుతూ.. ఆటో కార్మికుల సంక్షేమానికి బోర్డు ఏర్పాటు చేయాలని, కేంద్రం ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన మోటార్ వాహనాల చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల మంది రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. వీరి సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చట్టాలు తీసుకురాక పోగా వారి భవిష్యత్తును నిర్వీర్యం చేయడానికి అటు కేంద్ర ప్రభుత్వం 2019 మోటార్ వాహనాల చట్టాన్ని తీసకొచ్చారన్నారు. కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు సుధాకర్, వెంకటస్వామి, సైదులు, రాజు, శ్రీను, హుస్సేన్, సలేశ్వరం, సుల్తాన్, ఖాజామైను తదితరులు ఉన్నారు.

మాతృభాషను మరువొద్దు

పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కొల్లాపూర్, ఫిబ్రవరి 15 : మాతృభాషలో విద్యను అభ్యసించడం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయని ఎంఈవో ఇమ్మానుయేల్, తెలుగు భాషాభిమాని తెలుగు పండితుడు వేదార్థం మధుసూదనశర్మలు అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా మండల స్థాయి తెలుగు ప్రతిభా పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కన్నతల్లి వంటి మాతృభాషను ప్రతిఒక్కరూ గౌరవించాలన్నారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన గాంధీ స్మారక ఉన్నత పాఠశాలకు చెందిన వెంకటేశ్, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన నార్లాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు భారతి, శ్రావణిలను వారు అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఖుర్బాన్ అలీ, మల్లిఖార్జున్, శ్రీదేవి, సుదర్శన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన బీఆర్ఎస్ నాయకులు

మొక్కలు నాటిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహా గౌడ్

అచ్చంపేటటౌన్, ఫిబ్రవరి 15: పట్టణంలోని బీఆర్ఎస్ నాయకులు పట్టణంలో మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహాగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని చేపట్టి తెలంగాణాను సాధించే వరకు అలుపెరగని పోరాటం చేసి సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. అనంతరం మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఘనపూర్ మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్, గోపిరెడ్డి , మధు పాల్గొన్నారు.

తరగతి గదుల్లోనే.. దేశ భవిష్యత్

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 15 : విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపు దిద్దుకుంటుందని ప్రొఫెసర్ డాక్టర్ జగన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం చల్మారెడ్డి అధ్యక్షతన ల్యాబ్ ఇన్ఫర్మెటిక్ సాఫ్ట్‌వేర్ వ్యవస్థాపకుడు రాజశేఖర్‌చారి ఆధ్వర్యంలో మోటివేషన్ తరగతులు తీసుకున్నారు. అనంతరం రూ. లక్ష విలువ చేసే విద్యాసామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం చల్మారెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీకాంత్, మురళీధర్, శ్రీనివాస్, రాము, విజయ్‌రెడ్డి, కురుమూర్తి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న రాజశేఖర్‌చారి

భీముని చెరువును పునరుద్ధరిస్తే..

- **భూగర్భ జలాలకు తిరుగుండదు**
- **దృష్టి సారించాలని కోరుతున్న అన్నదాతలు**

భీముని చెరువు

కల్వకుర్తి, ఫిబ్రవరి 15: కల్వకుర్తి మున్సిపాలిటీలోని తిమ్మరాశిపల్లి భీముని చెరువును పునరుద్ధరిస్తే భూగర్భ జలాలకు తిరుగుండదని గ్రామ రైతులు అంటున్నారు. కేఎల్ఐ 29వ ప్రధాన కాల్వకు పక్కనే ఉన్న క్రమంలో చెరువును ఆధునీకరిస్తే కృష్ణానీటిని ఒడిసి పట్టుకునే అవకాశం ఉంటుందని రైతులు చెబుతున్నారు. కాల్వకు చెరువు సమాంతరంగా ఉండటంతో కాల్వలోకి కేఎల్ఐ నీరు వచ్చే అవకాశం ఉండేది కాదని, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కాల్వ పై భాగం నుంచి ఫీడల్ చానల్ తీయడంతో కొద్ది నీరు చేరుతుందని, కొందరు రైతులు చెరువులోని పూడిక, మట్టిని 4ఫీట్ల మేర తొలగించడంలో.. చెరువులో నాలుగు ఫీట్లలోనే కేఎల్ఐ జలాలు నిలువ ఉంటున్నాయని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం మరో 10ఫీట్ల మేర చెరువులోని మట్టిని తొలగిస్తే దాదాపు 14ఫీట్ల మేర కేఎల్ఐ నీటిని నింపుకునే అవకాశం ఉంటుందని రైతులు అంటున్నారు. చెరువులో నీటి నిల్వ ఉంటే భూగర్భ పెరుగుతామని, బోర్లు, బావులు ఎండకాలంలో కూడా సమృద్ధిగా నీటిని అందిస్తామని రైతులు అంటున్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చెరువు ఆధునీకరణ పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. అదేవిధంగా గ్రామంలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయాన్ని ఆధునీకరించడంలో భాగంగా కల్యాణ మండలం నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో వృద్ధాశ్రమం నిర్మించేందుకు ఒక రైతు స్థలం విరాళంగా ఇచ్చారని, ఆ స్థలంలో వృద్ధాశ్రమం నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని తిమ్మరాశిపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

సగర సభను విజయవంతం చేయాలి

బిజినేపల్లి, ఫిబ్రవరి 15 : ఈనెల 16న జిల్లా కేంద్రంలోని జెడ్పీ మైదానంలో నిర్వహించే సగర సంఘం సభను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు బాల్లక్ష్మయ్య కోరారు. జిల్లా కేంద్రంలో సగర సంఘం సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. సభకు రాష్ట్రస్థాయి నుంచి ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు.

ఎంఈవో జీవన్‌కుమార్‌ను సస్పెండ్ చేయాలి

అచ్చంపేటటౌన్, ఫిబ్రవరి 15: ఎంఈవో జీవన్‌కుమార్‌పై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆరు నెలల నుంచి ఉపాధ్యాయురాలిని మానసికంగా ఒత్తిడి చేస్తూ ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఇతను గతంలో కూడా ఇదేవిధంగా ప్రవర్తించడం జరిగిందని అతడిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

రుణమాఫీని మరిచిన ప్రభుత్వం

వంగూరు, ఫిబ్రవరి 15: కొందరికి మాత్రమే రుణమాఫీ చేసి మొత్తం రైతులకు మాఫీచేశామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుదని మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు కోట్ల నరేందర్‌రావు శనివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఇప్పటికీ చాలామందికి మాఫీకాక, తిరిగి పంట రుణాలను పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అందరికీ పూర్తి స్థాయిలో రుణమాఫీచేయడంతో పాటు రైతుభరోసాను అందించాలన్నారు.

పదవీకాలం పొడిగింపుపై హర్షం

చారకొండ, ఫిబ్రవరి 15: సింగిల్ విండో చైర్మన్ల పదవీకాలం ముగియడంతో మళ్లీ ఆరు నెలలు పొడిగించడంపై సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్ శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే వంశీకృష్ణ, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం..

అమ్రాబాద్, ఫిబ్రవరి 15: మండలంలోని మన్ననూర్ ఐటీడీఏ కార్యాలయంలో ప్రకృతి మార్గదర్శికోసం చెంచు యువత నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ పీవో రోహిత్‌గోపిడి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మన్ననూర్ పరిధిలోని కొల్లాపూర్, లింగాల, పదరా, బల్మూర్, అమ్రాబాద్‌లో ఉన్న నిరుద్యోగ యువతి, యువకులకు నేచర్‌గైడ్ పై శిక్షణ ఇవ్వబడుతాయని, ఇందుకు పదోతరగతి పాస్, ఫెలయిన మూడు నెలలుపాటు శిక్షణ ఉంటుందని,ఆసక్తి ఉన్నవారు దరఖాస్తుచేసుకోవాలన్నారు.

గర్భిణులు పరీక్షలు చేయించుకోవాలి

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 15: గర్భిణులు తప్పకుండా క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని మెడికల్ ఆఫీసర్ మానస తెలిపారు. శనివారం జిల్లా దవాఖాన పీపీ యూనిట్ విభాగంలో శనివారం నిర్వహించిన వ్యాక్సినేషన్ విజయవంతంగా పూర్తైందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సినవసరం లేదన్నారు. ప్రభుత్వం అందించే ఆరోగ్య సదుపాయాలను క్రమం తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. ముందస్తుగా వైద్యపరీక్షలు చేయించుకోవడం, సమతుల ఆహారం తీసుకోవడం తల్లిబిడ్డల ఆరోగ్యానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు.

సర్వే నెంబర్లనెందుకు బ్లాక్ లిస్టులో పెట్టారు

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 15: రాష్ట్ర ప్రభుత్వం 8500 సర్వే నెంబర్లను బ్లాక్ లిస్టులో పెట్టావల్సిన అవసరం ఎందుకొచ్చిందో రైతులకు సమాధానం చెప్పాలని మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు జక్కుల నర్సింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రోజు నుంచి రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్నారు. రైతులను రేవంత్ సర్కార్ వేధిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.